# పండగరోజు....

* కోటమర్తి వెంకటరమణమూర్తి *

●

బురుజుమీద నున్న జండా విజయసూచకంగా ఏండ్లుగడిచిన జీవచ్ఛవంలా ఎగురుతూనే వుంది—

నాథుడులేని తారాపథం...పండగ దినాన్ని మేళవించుకుని ప్రకాశిస్తున్నాది—

ప్రమిదదీపాలు వేయివెలుగులతో తేజరిల్లుతూ పర్వదినానికి సమహితత్వం దిద్దుతున్నాయి...

జువ్వలు మేఘాలకు ఎదురేగుతూ అందని ఆశాజ్యోతుల్లో పడి...ఆరిపోతున్నాయి.

ధనికవర్గం...,ముదుపుల్లాటి ముచ్చట్లను తీర్చుకుంటూంటే...నిర్ధన జీవాలు తృప్తికోసం పొమ్మంటున్నా వెలుగునీడల్లో చేరి ఆనందిస్తూ ప్రశంసిస్తున్నారు...

యువక హృదయాలు వాడి వడబోసిన శతవృద్ధుల్లా ఛటాఛటార్భటులను దూసుకు పయనం సాగించి కేళీరంగానికి దూకుతు పోతున్నాయి—

బురుజుప్రక్క గుడిశలోని పత్తిదీపం మిణుకుమిణుకు మంటూ వెలుగుతూంది—

ఎదుటి క్రీనీడలో చింకిచాపమీద విశ్రాంతికోసం, చైతన్య రహితంగా సాగిల పడి వున్నాయి రెండు బికారిజీవాలు—స్వార్థహృదయాల కోసం తమ వేడినెత్తురు ధారపోసే ఆ కష్టజీవితాలకు ఏపండుగా లేదు గాబోసు...???...పాపం...పొద్దల్లా కష్టపడినా పట్టెడన్నానికే చాలని ఆ అర్థాకటి భత్యంలో ఏ పండుగులూ ప్రవేశించడానికి ఆధారంలేదని నిశ్శబ్దమూక జీవాలకేం తెలుసు—???

సేవకావృత్తిలో పడి నలిగిన హృదయాలకు బుక్కెడుగంజిని తర్పణంగా విడిచి నిద్రాదేవియొడిలో చేరి హాయిగా విరామం తీర్చుకుంటున్నాయి—అక్కడే శాంతి... సుఖము...ఆనందము యిమిడి వున్నాయి, కాబోసా నిర్భాగ్యజీవులకు—

నక్షత్రపథానికి దారితీసే ఆ తారాజువ్వలు తాత్కాలికంగా ఆ పూరిగుడిశను ఆలింగనం చేసుకున్నాయి ఆ ధాటికి తట్టుకోలేని ఆ జీర్ణకుటీరం అగ్నిదేవుని తీక్ష్ణజ్వాలలను భరింపలేకపోయింది...

క్షణకాలం...—,

పర్ణసాల భగభగలాడింది. పూరికి చిత్రం వీధికి పెద్దజ్యోతి...అమరజీవులకు


కథాంజలి

| | |
|---|---|
| విడిప్రతి | 0-3-0 |
| సంవత్సర చందా | 3-4-0 |

(ప్రత్యేకసంచికలతో సహా)

రత్నకణిక...కష్టజీవులకు మృత్యుఘటిక... అగ్నిరక్షక శకటాలు గణగణలాడుతూ వచ్చేయి...—,

ఫలితం...—???

అర్ధభాగం దగ్ధమైన రెండు నిర్జీవ శరీరాలను పైకితీసేరు—

సంస్కర్తలు పాపం అన్నారు... స్వార్థజంబుకాలు అట్టహాసం చేసేరు... కవులు కన్నీరు కార్చేరు...పత్రికలు ఒక్క రోజు పనికి కొంత "మేటర్" సంపాదించేయి...

తోడి కష్టజీవాలు మాత్రం పండగనాటి శ్మృతిపథంగా ఆ రెండు ప్రాణాలు విడిచిన స్థలాన్ని రుద్రభూమిగా వదిలేసేరు ఈనాటివరకూ...

బురుజుమీద నున్న జెండా విజయసూచకంగా ఏండ్లుగడిచిన జీవచ్ఛవంలా ఎగురుతూనే వుంది...—


## ప్రతియింటికీ ప్రతివారికీ అవసరమయ్యే ప్రక్రియలు!!!

### అయోడిసాల్
**IODISAL** (REGD)

రక్తశుద్ధికి ఉత్తమౌషధము.

దేహంలో ఉష్ణాధిక్యతవల్ల ఏర్పడే వెట్టకాక, గ్రంధి, కందశూల, మూలశంక, కీళ్ళనొప్పులు. గండవాతము, వాతము, వాయువు, మేహరోగములు, దుర్నీరు కారణంగా వచ్చే చీడ, పొడ తీట, దురద, గజ్జి— మొదలయిన వాటిని నివారించి రక్తాన్ని శుద్ధిపరచుటలో 'అయోడిసాల్' ప్రసిద్ధిగన్న వుత్తమోత్తమౌషధము, కాలప్రవర్తి చక్కగా వుంటుంది. రక్తాన్ని వృద్ధిపరచి దేహానికి వుత్సాహాన్ని కలిగిస్తుంది.

### సైబాల్
**CIBOL** (REGD)

[పైపూతకు మాత్రమే]

చర్మరోగాలు యెక్కువయైన యీ రోజులలో యిది మీ పరమమిత్రము !!!

పొడ, తామర, రొచ్చుపుండ్లు, కక్కూస్ దురదలు, సెగగడ్డలు, ముఖముమీది మొటిమలు, తీట, గజ్జ, పైత్యపు దద్దుర్లు, కాలినబొబ్బలు మొదలైన అన్నితరహాల చర్మరోగముల మీదను 'సైబాల్' అద్భుతముగా పనిచేస్తుంది. దీనిలో పాషాణము యెంతమాత్రమూ చేర్చబడలేదు; కనుక నిర్భయంగా దీన్ని వాడవచ్చును. గుడ్డల్ని ఖరాబు చేయదు..

*Manufacturers*:

**The South Indian Manufacturing Co., Madura.**

*Agents*:

***RAJAN DRUG STORES, Nyneappan Naick Street, Madras 3.***
***SEETHARAMA GENERAL STORES, Bezwada.***
***GIRIJA MEDICAL STORES, Bangalore City.***
***M. C. A. HUDA & CO., 20, Dam Street, Colombo.***


Edited and Published by A. N. Raghavachar, No. 32, Krishnappa Naick Tank St. G. T. Madras.
Printed by V. Kuppuswamy Chetty at Bharatamata Press 39, Anderson Street, G. T., Madras.